క్లుప్తంగా

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ టౌన్ : విధి నిర్వహణలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన కనగల్ మండలం పొనుగోడు గ్రామ పంచాయతీ కార్మికుడు పగుడోజు వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ సీఐటీయూ నాయకులు గురువారం కలెక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. చినపాక లక్ష్మీనారాయణ, మురళీధర్, సత్తయ ఎల్లేష్, విజయ్ పాల్గొన్నారు.

కిసాన్ సెల్ అధ్యక్షుడిగా జాన్ రెడ్డి

మునుగోడు : కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా సింగారం గ్రామానికి చెందిన దేప జాన్‌రెడ్డి నియమితులయ్యారు. కిసాన్ సెల్ సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సింహా రెడ్డి గురువారం జాన్‌రెడ్డికి నియామక పత్రం అందజేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడిగా సైదులు

మునుగోడు : కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడిగా కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మునుగోడులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సైదులును ఎన్నుకున్నారు.

కరాటే పోటీలకు ఎంపిక

చండూరు : నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో 67వ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పాఠశాలల కరాటే సెలక్షన్స్-2023 బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక గాంధీజీ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు మొగుదాల శ్రీనిధి (అండర్-14), కె.అశ్విని (అండర్-17), ఎండీ. జోహాఫ్సీన్ (అండర్-14), సీహెచ్ విష్ణు (అండర్-14) రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. గురువారం గాంధీజీ విద్యాసంస్థలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు విద్యార్థులను సన్మానించారు. విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, కట్టికోల వెంకటరావు, పీఈటీ గణేశ్ పాల్గొన్నారు..

నల్లగొండ టూటౌన్ : పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని స్రవంతి స్కూల్ విద్యార్థులు పి. నిహారిక, బి.నిక్షిత రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వారణాసి రజినీకాంత్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

కరాటే క్రీడాకారిణికి సన్మానం

నల్లగొండ టూటౌన్ : ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన పాడపంగి సహారిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ంది. గురువారం సహారికను కళాశాల ప్రిన్సిపాల్ మునవర్ అమీనా ఘనంగా సత్కరించారు.

కామర్స్‌లో పీహెచ్‌డీ పట్టా పొందిన సునీత

నల్లగొండ : కామర్స్‌లో చేసిన పరిశోధనకుగాను నల్లగొండలోని ఎస్ఎల్‌బీసీ మహిళా డిగ్రీ గురుకుల కళాశాల కామర్స్ అధ్యాపకురాలు ఎస్. సునీత ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. డైనమిక్ ఆఫ్ క్యాపిటల్ స్ట్రక్చర్ ఆన్ ఎంపిరికల్ ఎనాలిసిస్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ అనే అంశంపై 2017 నుంచి 2022 మధ్య కాలంలో సునిత పరిశోధనలు చేశారు. దీనికి ఐపీ ఈ ఫెలోషిప్ పొందారు. వైస్ చాన్సలర్ ప్రొ. రవీందర్, అడోబ్ సంస్థ సీఈఓ శంతన్ నారాయణ చేతుల మీదుగా సునిత పీహెచ్‌డీ పట్టా పొందారు.

బాస్కెట్ బాల్ విజేత ఎన్జీ కళాశాల జట్టు

రామగిరి(నల్లగొండ): ఎంజీ యూనివర్సిటీలో జరుగుతున్న అంతర్ కళాశాలల బాస్కెట్ బాల్ పోటీల్లో నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలకు చెందిన బాలుర జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు కేరళలో జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల బాస్కెట్ బాల్ పోటీలకు ఎన్జీ కళాశాల జట్టు ఎంపికై ంది. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, పీడీ మల్లేష్, సీఓఈ బి.నాగరాజు అభినందించారు.

బీఎస్పీ నాయకులపై ఫిర్యాదు

మునుగోడు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే సమయంలో బీఎస్పీ నాయకులు చెప్పులు వేసుకుని అంబేద్కర్‌ను అవమానించారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మునుగోడు పోలీసులకు అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు బెల్లం బాలశివరాజు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ బీఎస్పీ నాయకులు కావాలనే అంబేద్కర్‌ను అవమానపరిచారని అన్నారు.

కళాశాలకు సామగ్రి అందజేత

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని కేపీఎం(కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్) బాలుర జూనియర్ కళాశాలకు పూర్వ విద్యార్థి సామగ్రి అందజేశారు. కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి ఇడుకుళ్ళ రమేష్-శారద దంపతుల సౌజన్యంతో వారి కూతురు యశశ్రీ రూ. 3 లక్షల విలువ గల ఫ్యాన్లు, సౌండ్ సిస్టం, బోర్డులను గురువారం ప్రిన్సిపాల్ నరేందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మిర్యాలగూడ భాస్కర్, సభ్యులు ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి, సతీష్ కోడే, జి.అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక భద్రత
- నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- 'సాక్షి'తో నల్లగొండ, నకిరేకల్, మునుగోడు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్.రవి, హేమంత్ కేశవ్ పాటిల్, దామోదర్‌రావు



నల్లగొండ : నామినేషన్ల స్వీకరణకు సిద్ధమైన ఆర్డీఓ కార్యాలయం



నకిరేకల్ : మార్కెట్ ఆఫీస్‌లో నామినేషన్ స్వీకరించే ఆర్ఓ కార్యాలయం



చండూరులో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం

నల్లగొండ : అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు సంబంధించి నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని నల్లగొండ, నకిరేకల్, మునుగోడు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎస్.రవి, హేమంత్ కేశవ్‌పాటిల్, దామోదర్‌రావు, తెలిపారు. గురువారం వారు 'సాక్షి'తో మాట్లాడారు. శుక్రవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

ఎన్జీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్



నల్లగొండ ఆర్డీఓ ఎన్.రవి

ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చులను తప్పకుండా సమర్పించాల్సి ఉంటుందని నల్లగొండ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. రవి తెలిపారు. గత ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు నిర్ణీత సమయంలో ఎన్నికల ఖర్చులు సమర్పించకపోవడంతో ఆ నలుగురు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారన్నారు. స్వతంత్ర అభ్యర్థుల కోసం 193 గుర్తులను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. నల్లగొండ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. నామినేషన్ల సందర్భంలో హెల్ప్ డెస్కులు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎన్జీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్లకు పోస్టల్ బ్యాలెట్‌కు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చినందున వారికి 12 డి దరఖాస్తులు అందించామన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారికి పోలింగ్, పోలీస్ సిబ్బందితో పాటు పొలిటికల్ ఏజెంట్ల ఆధ్వర్యంలో ఇంటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయించుకుని వస్తారని అన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని ఆర్ఓ రవి తెలిపారు.

నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ



నకిరేకల్ ఆర్ఓ హేమంత్ కేశవ్ పాటిల్

నకిరేకల్ : శాసనసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ సజావుగా జరిగేందుకు నకిరేకల్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అదనపు కలెక్టర్, నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ వెల్లడించారు. పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే.. నకిరేకల్‌లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలోనే తహసీల్దార్ కార్యాలయం ఉన్నందున మార్కెట్ కార్యాలయం చాంబర్‌లోనే నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 5న ఆదివారం సెలవు దినం కావడంతో ఆరోజు స్వీకరణ ఉండదు. అభ్యర్థి నాలుగు సెట్లు అందజేయవచ్చు. ఖాళీ నామినేషన్ పత్రాలను శుక్రవారం నుంచి ఆర్ఓ కార్యాలయం నుంచి పొందవచ్చు. 13వ తేదీన నామినేషన్ల పరిశీలన, 14వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం పోటీలో నిలిచే అభ్యర్థులు జాబితా ప్రకటన ఉంటుంది. నకిరేకల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశాం. నియోజకవర్గ వ్యాప్తంగా 305 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఎన్నికల ఖర్చు, లావాదేవీలు అందులోనే నడపాలి. రెండు పాస్‌ఫొటోలు, ఓటర్ కార్డు, బలపరిచే అభ్యర్థుల గుర్తింపు కార్డులు, డిపాజిట్ మొత్తం ఎస్సీలకు రూ.5వేలు, కుల ధృవీకరణ పత్రాలు జతచేయాలి. పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా బీఫారాలు అందజేయాలి. అభ్యర్థులు వారి భార్య పేరుమీద ఉన్న ఆస్తుల వివరాలను కూడా సమర్పించాలి. నామినేషన్ల స్వీకరణ సమయంలో పూర్తి వీడియో చిత్రీకరణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుంది. సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక భద్రత ఏర్పాటుచేశామని ఆర్ఓ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు.

చండూరు తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ



మునుగోడు ఆర్ఓ దామోదర్ రావు

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసే వారినుంచి నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మునుగోడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు తెలిపారు. గురువారం ఆయన చండూరులోని (తహసీల్దార్)ఆర్ఓ కార్యాలయంలో సాక్షి తో మాట్లాడారు. పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే.. చండూరు తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. గతంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 298 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. అదనంగా మరో 9 పోలింగ్ కేంద్రాలు నూతనంగా ఏర్పాటు చేశాం. నగదు, బంగారం ఇతరత్రా వస్తువుల సరఫరాపై నిఘా ఉంచేందుకు చండూరు మండలం ఉడతలపల్లి, మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి, మునుగోడు మండలం గూడపూర్, చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామ శివారుల్లో ప్రధాన చెక్ పోస్టులను ఏర్పాటు చేశాం. ప్రతి చెక్ పోస్టు దగ్గర సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. మునుగోడు నియోజకవర్గంలో 112 గ్రామాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించాం. ఇక్కడ ప్రత్యేక పోలీసులతో నిఘా ఉంచాం. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రెండు వీడియో బృందాలు, 9 యంసీసీ బృందాలు పనిచేస్తున్నాయి. ఆర్ఓ కార్యాలయం వద్ద ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 40 మంది పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుంది. ఆర్ఓ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్లు ఏర్పాటు చేశాం. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 2,48,377 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,24,434 , మహిళలు 1,23,938 ఉన్నారు. నామినేషన్ల ఫారం పూర్తి చేయడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాం. మీడియాకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి, మీడియా ఇన్‌చార్జ్‌గా మునుగోడు తహసీల్దారు నరేందర్‌ను నియమించామని మునుగోడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు తెలిపారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

నల్లగొండ : విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రోడ్డులోని విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల సమావేశం నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో డీఈ ఎస్.వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ సమావేశానికి వినియోగదారులు హాజరు కావాలని కోరారు.

అచీవ్‌మెంట్ సర్వేపై శిక్షణ

చిట్యాల : పట్టణంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో గురువారం ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వేపై హెచ్ఎంలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 3,6,9 తరగతుల విద్యార్థులకు ఇంగ్లిష్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ప్రభుత్వం అందజేసే ప్రశ్నాపత్రాల ద్వారా సర్వే నిర్వహించాలని ఎంఈఓ కుకుంట్ల నర్సింహ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు కరుణాకర్‌రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి వితరణ

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని మల్లేపల్లివారిగూడెం బేతనీయ క్రిస్టియన్ మినిస్ట్రీస్ వృద్ధుల అనాథాశ్రమానికి ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వాటర్ ఫిల్టర్, వాటర్ కూలర్, వాకింగ్ స్టిక్స్, బీపీ, పల్స్ ఆక్సీ మీటర్, దుప్పట్లు అందజేశారు. ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రష్మీ సిన్హా, ఆశ్రమ నిర్వాహకులు దాసరి ప్రీతిప్రశాంత్, వాడపల్లి సరిత నవీన్, ఎస్‌బీఐ సిబ్బంది మింటు గార్గ్, శిల్పి బరియార్, రష్మితా పాత్ర, లతారావు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

మునుగోడు : మండలంలోని చల్మెడ గ్రామంలోని ఓ రైతు వ్యవసాయ భూమిలో సాగుచేసిన పత్తి పంట ప్రదర్శన గురువారం నిర్వహించారు. మండలంలోని దాదాపు 500 మంది రైతులు పత్తిచేను పరిశీలించారు. తాను పాటించిన సాగు విధానాన్ని రైతు కొంక రాజయ్య ప్రదర్శనకు వచ్చిన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పి. స్వామి, డి. సత్యనారాయణ, పృథ్వి, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం గ్రామ పరిధి ఇందుర్తి గ్రామానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, వార్డు మెంబర్ అశ్వినిగణేశ్, లపంగి భిక్షం, ఏరుకొండ అబ్బయ్య, శ్రీను, నర్సింహ, లింగం, గిరి పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం

కనగల్ : నల్ల గొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి అన్నారు. గురువారం జి యడవల్లి గ్రామంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మార్కెట్ చైర్మన్ గుండెబోయిన భిక్షం, కనగల్ యూత్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, ఎస్కే షబ్బీర్, కొరివి శంకర్, పోలే విజయ్‌కుమార్, రామకృష్ణ, సైదులు, నరేందర్ తదితరులున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

చిట్యాల: టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈఓ బొల్లారం భిక్షపతి సూచించారు. చిట్యాల మండలం వెలిమినేడు, పెద్దకాపర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. టెన్త్ విద్యార్థులు నామినల్ రోల్స్‌ను నేషనల్ ఐడీ ప్రకారం ఎలాంటి తప్పిదాలు లేకుండా సరిచేయాలన్నారు. మధ్యాహ్న భోజన మెనూను పకడ్బందీగా అమలు చేస్తూ విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆత్మల పండుగ



సమాధుల వద్ద ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

కేతేపల్లి : మండల కేంద్రంలో క్రైస్తవులు ఆత్మల పండుగ(సమాధుల పండగ)ను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం ఉదయం స్థానిక చర్చిలో మతగురువు ప్రాంచీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సాయంత్రం వేళ క్రైస్తవులు సామూహికంగా తమ కుటుంబీకుల సమాధుల వద్దకు వెళ్లి వాటిని పూలతో అందంగా అలకరించారు. సమాధులపై కొవ్వొత్తులు వెలిగించి తమ పూర్వీకుల ఆత్మలకు శాంతి ప్రసాదించాలని ఏసు ప్రభువును వేడుకున్నారు. మత గురువుల ఆధ్వర్యంలో సమాధుల వద్ద ఏర్పాటు చేసిన పూజాప్రాంగణంలో ప్రార్థనలు చేశారు. మండల కోఆప్షన్ సభ్యులు అవ్వారి శౌరయ్య, చర్చి కమిటీ ప్రతినిధులు పసల ఆరోగ్యయ్య, మాదాను బాలస్వామి, ఆర్లగడ్డ అమర్, జోసఫ్, విజయ్‌రాజు, విజయ్‌కుమార్, పసల దనరాజ్, పొలిశెట్టి జోజప్ప, క్రైస్తవులు కాల్వ శౌరయ్య, ఎ.ప్రవీణ్, అవ్వారి రాయప్ప, బందా లూబెత్, చింతా ఆంధ్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టూటౌన్ : కేసీఆర్ నాయకత్వంలో తాను నల్లగొండలో చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుంచి యువత, ప్రజలు భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ మండలం వెలుగుపల్లి, నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన కాంగ్రెస్, బీజేపీ ముఖ్య కార్యకర్తలు 500 మందికి పైగా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలందరు ముందుకు వచ్చి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట చంద్రశేఖర్, 17వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ లెంకల రాంరెడ్డి, 16వ వార్డుకు చెందిన మందడి మధుసూదన్‌రెడ్డి, 31వ వార్డు నుంచి పుట్ట కోటయ్య, 20వ వార్డు నుంచి గోగుల యాదగిరి, బయ్య కృష్ణ, 47వ వార్డు నుంచి సింగారపు విజయ్, నరేష్, సంతోష్ ఆధ్వర్యంలో 500 మందికి పైగా బీఆర్‌ఎస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా కనగల్ మండలం పర్వతగిరి, తిప్పర్తి కి చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, హమాలీలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, సింగం లక్ష్మి, దేప వెంకట్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, వట్టిపల్లి శ్రీనివాస్, రంజిత్, ప్రసన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

కనగల్ : మండల పరిధిలోని పర్వతగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే కంచర్ల నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, సర్పంచ్ చనగాని అంజమ్మరాంచంద్రు, ఆలయ మాజీ చైర్మన్ నల్లబోతు యాదగిరి, చనగాని రామకృష్ణ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్ : రామచంద్రాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి, ఎనుగుల దోరి, చౌడంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, సర్పంచ్‌లు గోసుల భద్రాచలం, దుబ్బ మధు, మహేశ్వరం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలి

నకిరేకల్ : బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ ఇన్‌చార్జ్‌లు, సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, డాక్టర్ చెరుకు సుధాకర్, చింతల సోమన్న, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, పెండెం సదానందం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్‌దే

కట్టంగూర్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని రామచంద్రాపురం, అయిటిపాముల గ్రామాల్లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. చెరుకు సుధాకర్, చింతల సోమన్న, జెడ్పీటీసీ తరాల బలరాములు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, సర్పంచ్ సూరారపు ప్రియాంకగణేశ్, ఎంపీటీసీలు నల్లమాద వీరమ్మ సైదులు, బెల్లి మహాలక్ష్మిసుధాకర్, బొడ్డుపల్లి హనుమయ్య, చెవుగోని నాగరాజు, రవి, నీలం గణేశ్ ఉన్నారు.

ఇందిరమ్మ రాజ్యం వస్తేనే అందరికీ న్యాయం



నార్కట్‌పల్లి : కోమటిరెడ్డి అనిల్‌రెడ్డిని సన్మానిస్తున్న వీరేశం, చిత్రంలో అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి తదితరులు

- నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం

కట్టంగూర్ : ఇందిరమ్మ రాజ్యం వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. గురువారం కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్‌పల్లి భాస్కర్లబాయి, పిట్టంపల్లి, పామనగుండ్ల, ఎరసానిగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండడంతో రోజురోజుకూ మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, ఎంపీటీసీ మాద యాదగిరి, సర్పంచ్ పులిగిల్ల ఆంజనేయులు, పెద్ది యాదగిరి, మాద లింగస్వామి, బూరుగు శ్రీను తదితరులు ఉన్నారు.

బి.వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేస్తాం

నార్కట్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బి. వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేసి 62 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. గురువారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలువ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోమటిరెడ్డి అనిల్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అల్లుబెల్లి రవీందర్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్‌రెడ్డి, కొంపెల్లి సైదులు, దేవకమ్మ, సర్పంచ్‌లు మల్లేషం, శంకర్, కొండయ్య, నరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, రాజు, సామ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అచ్చాలు, సిద్దగోని స్వామి, సట్టు సత్తయ్య, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చిన్నతుమ్మలగూడెం, ఏనుగులదోరి, ఔరవాణి, బెండల్‌పహాడ్, గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దాదాపు 100 మంది వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రజా వ్యతిరేక విధానాలను వివరించాలి

- మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు : మాట్లాడుతున్న రాజగోపాల్ రెడ్డి

మునుగోడు : పదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం మునుగోడులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, జాల వెంకన్న యాదవ్, బూడిద లింగయ్య యాదవ్, యాదయ్య గౌడ్, బాతరాజు సత్తయ్య, వెంకన్న గౌడ్, మందుల సైదులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. ఆయన గురువారం రాత్రి గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, పగిళ్ళ యాదయ్య మరికొంత మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

కోమటిరెడ్డి గెలుపే లక్ష్యం



మాట్లాడుతున్న గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ : కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం నల్లగొండ పట్టణంలోని 5వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీనివాస కాలనీలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు. వార్డు ఇన్‌చార్జ్ నల్లగొండ అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రి, మాజీ కౌన్సిలర్ ఆవుట రవీందర్, సంజయ్, భగత్, వంశీ, పున్న వెంకన్న, జానయ్య, ఆనంద్, పున్న పవన్, వెంకన్న, నరేష్, రాము, సందీప్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'జిల్లాలో మూడు స్థానాల్లో పోటీ చేస్తాం'

చిట్యాల : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తులు సర్దుబాటు కాకపోతే జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, నకిరేకల్ నియోజకవర్గాల్లో సీపీఎం అభ్యర్థులు పోటీలో ఉంటారని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. చిట్యాలలో గురువారం జరిగిన సీపీఎం నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుక్రవారం మిర్యాలగూడలో జరగనున్న పార్టీ జిల్లా స్థాయి సమావేశానికి పార్టీ జిల్లా, మండల కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు హాజరుకావాలని కోరారు. జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకటేశ్వర్లు, జిట్ట సరోజ, లూర్దు మారయ్య పాల్గొన్నారు.

ఓక్ ట్రీ విద్యార్థుల ప్రతిభ

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాల విద్యార్థులు ది అసోసియేషన్ ఆఫ్ మాథమెటిక్ టీచర్స్ ఆఫ్ ఇండియా 2023 టెస్ట్‌లో ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ గింజల నరేందర్ రెడ్డి తెలిపారు. వి.సాయి రామ్, కె. తనూశ్రీ, సీహెచ్.అనిరుథ్‌రెడ్డి, టి. అనూశ్రీ, జి.అదీశ్‌రెడ్డిలు తదుపరి స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. గురువారం పాఠశాల డైరెక్టర్ మంగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వి.రాజ్యలక్ష్మి విద్యార్థులను అభినందించారు.

చీరల పంపిణీ

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలో కోలాట బృందానికి రేగట్టె దినేష్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలకృష్ణ గురువారం చీరలు, గజ్జలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఉప సర్పంచ్ దోనాల శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్ల రమణ, శ్రీనుస్వామి, కోలాట బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.